క్లుప్తంగా

9న మండల సమావేశం

ఉరవకొండ రూరల్: స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈనెల 9న ఉదయం 9.30 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీపీ చందా చంద్రమ్మ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కార్యాక్రమానికి జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, అధికారులు హాజరు కావాలన్నారు.

ఘనంగా రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట


రేణుకా ఎల్లమ్మకు పూజలు నిర్వహించిన దృశ్యం

కూడేరు: మండలంలోని ఉదిరిపికొండలో గ్రామస్తుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శుక్రవారం వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతిష్ట అనంతరం అమ్మవారికి విశేషంగా అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేపట్టారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.కార్యక్రమంలో గ్రామపెద్దలు, నిర్వాహకులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

బొమ్మనహాళ్: మండలంలోని కల్లుదేవనహళ్లి, గోవిందవాడ గ్రామాల్లో ప్రభుత్వ విప్ కాపురామచంద్రారెడ్డి చొరవతో తాగునీటి సమస్య పరిష్కారమైంది. గత ఏడాది ఆగస్టులో భారీగా వరద రావడంతో వేదావతి హగరిలో ట్రాన్స్‌ఫార్మర్లు, తాగునీటి మోటార్లు ధ్వంసమయ్యాయి. తాగునీటి బోర్లు బూడిపోయాయి. దీంతో కల్లుదేవనహళ్లి, గోవిందవాడ గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తింది. అప్పట్లో ఆయా గ్రామాలకు తాత్కాలిక బోరు, శ్రీరామిరెడ్డి నీటిని అందజేశారు. నీటి సమస్య అక్కడక్కడా ఉండడంతో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి దృష్టికి స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు తీసుకెళ్లడంతో.. వెంటనే స్పందించిన ఆయన బోరు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం కల్లుదేవనహళ్లి సమీపంలో వేదావతి హగరి నది సమీపంలో వేస్తున్న చేతిబోరును విప్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రెండు గ్రామాల ప్రజలకు తాగునీటిని అందించేందుకు బోరు వేయిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు చంద్రశేఖర్ రెడ్డి, లోకేష్, వైస్ ఎంపీపీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'ఫ్యామిలీ డాక్టర్' గ్రామీణులకు వరం

బొమ్మనహాళ్: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంతో గ్రామీణులకు ముంగిట్లో వైద్యం అందుతోందని మండల వైద్యాధికారిణి శ్రీలక్ష్మి అన్నారు. శుక్రవారం మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులు, రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి సూచనలు, సలహాలు అందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవం తల్లీబిడ్డకు శ్రేయస్కరమన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త గోవర్ధన, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

నేడు వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన

బొమ్మనహాళ్: మండలంలోని కురువళ్లిలో శనివారం నూతన వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గణపతి పూజ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం ఉదయం 7.20 గంటలకు వాల్మీకి విగ్రహాన్ని ప్రతిష్టిస్తామన్నారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి హాజరవుతారన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

కళ్యాణదుర్గం: మండలంలోని వెంకటంపల్లి, కొండాపురం, మంగళకుంట, తిమ్మసముద్రం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను శుక్రవారం సీడీపీఓ లక్ష్మీ ప్రసన్న ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీడీపీఓ మాట్లాడుతూ పీపీ1, పీపీ2 ద్వారా పిల్లలకు బోధన అందించాలన్నారు. ప్రతి మహిళా గర్భం దాల్చినప్పటి నుంచి బిడ్డ పుట్టే వరకూ తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాల్లోని పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రాన్ని ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ తెరచి ఉంచాలన్నారు. మెనూ ప్రకారం గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ఆహారం అందజేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు వైఎస్సార్ ప్రీ ప్రైమరీ చదువు తప్పక అందించాలన్నారు. సూపర్‌వైజర్ ఓబులమ్మ, బీపీఏ జ్ఞానేశ్వరి పాల్గొన్నారు.

'తీరు మారకపోతే చర్యలు'

కళ్యాణదుర్గం: 'ప్రభుత్వ జీతాలు తీసుకుంటున్నారు...చిన్న చిన్న పనులకు కూడా పేదలను నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారు..మీ పనితీరు మారకపోతే చర్యలు తప్పవు' అని కళ్యాణదుర్గం ఆర్డీఓ నిశాంత్ రెడ్డి హెచ్చరించారు. తహసీల్దార్ కార్యాలయ సిబ్బందిపై పలు ఫిర్యాదులు అందడంతో శుక్రవారం రాత్రి ఆయన ఆకస్మికంగా కార్యాలయాన్ని తనిఖీ చేశారు. చుక్కల భూములకు సంబంధించిన ఫైళ్లను చివరి నిమిషంలో ఆర్డీఓ కార్యాలయానికి పంపడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల నుంచి చిన్న సమస్యలపై పనులకు వచ్చే వారి ఫైళ్లను కూడా క్లియర్ చేయకుండా నెలల తరబడి ఎందుకు జాప్యం చేస్తున్నారంటూ మండిపడ్డారు. పలుమార్లు హెచ్చరించినా కొందరు తీరు మార్చుకోవడం లేదని...ఇలాగే కొనసాగితే శాఖా పరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలి

- వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం
- ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి


బొమ్మనహాళ్: ప్రచారం చేస్తున్న ప్రభుత్వ విప్ కాపురామచంద్రారెడ్డి

బొమ్మనహాళ్: శాసనమండలి ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థులకు తొలి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని ఉపాధ్యాయులను ప్రభుత్వ విప్ కాపురామచంద్రారెడ్డి అభ్యర్థించారు. గురువారం బొమ్మనహాళ్‌లో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల శాసనమండలి అభ్యర్థులు వెన్నపూస రవీంద్రారెడ్డి, ఎంవీ రామచంద్రారెడ్డి తరఫున విప్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జెడ్పీ ఉన్నత పాఠశాలతో పాటు, కేజీబీవీ, జూనియర్ కళాశాల, ప్రతిభ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో సిబ్బంది, పట్టభద్రులను చైతన్య పరుస్తూ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో విద్య, వైద్యరంగాల అభివృద్ధికి విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి గొని ఉపేంద్రరెడ్డి, వైస్ ఎంపీపీ రమేష్, నాయకులు మాధవరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నాయుడు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

వెన్నపూస రవీంద్రారెడ్డికి మద్దతివ్వండి

కళ్యాణదుర్గం: త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల స్థానం నుంచి వైఎస్సార్‌సీపీ తరఫున బరిలో ఉన్న వెన్నపూస రవీంద్రా రెడ్డికి మద్దతు ఇవ్వాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. శుక్రవారం పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, సచివాలయ కన్వీనర్ ఆంజనేయులు, మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ బిక్కి నాగలక్ష్మి, వైస్ చైర్మన్ రామచంద్ర వక్ఫ్ బోర్డు సభ్యుడు షేక్షావలి, నాయకులు నరసింహారెడ్డి, భాస్కర్‌రెడ్డి, వన్నూరుస్వామి తదితరులు పలు ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో ప్రచారం చేపట్టారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

ఉరవకొండ: వైఎస్సార్‌సీపీ బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఉరవకొండ పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల్లో వైఎస్సాఆర్‌సీపీ నాయకులు, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రచారం చేపట్టారు. వైస్ ఎంపీపీ నరసింహులు, జెడ్పీ మాజీ సభ్యుడు సింగాడి తిప్పయ్య ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రఘురాములు తదితరులు పాల్గొన్నారు.


కళ్యాణదుర్గం: ఎమ్మార్సీ వద్ద ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


ఉరవకొండ: ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రవీంద్రారెడ్డికి ప్రథమ ఓటు వేయండి

విడపనకల్లు: పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డికి మీ ప్రథమ ఓటేసి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు అభ్యర్థించారు. శుక్రవారం మండలంలోని పాలికి, గడేకల్లు, ఎస్.తిమ్మాపురం, కడదరబెంచి, డొనేకల్లు, హంచనహాల్, గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసన్న అధ్వర్యంలో ఎంపీపీ కరణం పుష్పావతి, రాష్ట్ర నేత, జేసీఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి, జెడ్పీటీసీ హనుమంతు తదితరులు ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు ఓబుశేసు, భీంరావు, మాజీ సర్పంచు కరణం భీంరెడ్డి, గాజుల చిన్న వెంకటేశులు, మాధవరెడ్డి, సర్పంచులు జయసింహ, కురుబ దేవరాజు, కేశన్న తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

గుమ్మఘట్ట: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఆయుష్ వైద్యాధికారిణి రాధమ్మ సూచించారు. మండలకేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గర్భిణులు, బాలింతలకు సీజనల్ వ్యాధులపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ రాత్రిపూట దోమతెరలను తప్పనిసరిగా వాడాలన్నారు. నీటిని ఎక్కువ రోజులు నిల్వ చేసుకోరాదన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

దళితుల స్థలాలను కాపాడండి

కళ్యాణదుర్గం: రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాళ్ మండలంలోని గోవిందవాడలో దళితుల స్థలాలను కాపాడాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ తిరుపాల్, జిల్లా కో కన్వీనర్ జయప్రకాష్, కో కన్వీనర్ సాకే గురుమూర్తి బాధితులతో కలిసి ఆర్డీఓ నిశాంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గోవిందవాడ గ్రామ కంఠంలో సర్వే నంబర్173-బీలో 13.50 ఎకరాల్లో అన్ని కులాలకు చెందిన వారు ఇళ్లను నిర్మించుకున్నారన్నారు. అయితే ఇళ్లకు ఆనుకుని ఉన్న ఖాళీ స్థలంలో ప్రస్తుతం మార్కెట్ యార్డు గోడౌన్‌ను నిర్మించడానికి పునాదులు తవ్వి నిర్మాణాలు చేపడుతున్నారని ఆర్డీఓ దృష్టికి తీసుకొచ్చారు. ఇంటి స్థలం లేని దళితులు చాలా మంది ఉన్నారని, ఖాళీ స్థలంలో నిర్మాణాలను ఆపి దళితులకు స్థలాన్ని కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో తాలూకా నాయకులు తిప్పేపల్లి రాజు, కృష్ణాపురం బాబు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యంతో చదవాలి


విద్యార్థులకు అట్టలను అందజేస్తున్న బీసీ సంక్షేమశాఖ డీడీ కుష్బూ కొఠారి

కళ్యాణదుర్గం: పదో తరగతి విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని బీసీ సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ కుష్బూ కొఠారి సూచించారు. స్థానిక బీసీ వసతి గృహంలో శుక్రవారం డివిజన్ పరిధిలోని పదో తరగతి చదువుతున్న బీసీ వసతి గృహ విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతపురం నుంచి వచ్చిన క్రియేటర్ క్రిష్ణ పదో తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు ఒత్తిడిని ఎలా జయించాలి..? మంచి మార్కులు సాధించాలంటే ఎలాంటి ప్రణాళిక వేసుకోవాలి...? తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్‌లు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని బీసీ వసతి గృహ అధికారులు కుళ్లాయిస్వామి, సత్యనారాయణ, అరుణకుమారి, సతీష్, రాజశేఖర్, పద్మావతి, అశ్వర్థ, సుబ్రమణ్యం, లక్ష్మి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్షలంటే ఒత్తిడి వద్దు


మాట్లాడుతున్న డిప్యూటీ డీఈఓ పద్మప్రియ

శెట్టూరు: పదో తరగతి విద్యార్థులు అవగాహనతో చదవడం ద్వారా పరీక్షల్లో ఉత్తీర్ణత సాధిస్తారని డిప్యూటీ డీఈఓ పద్మప్రియ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో అనంత సంకల్పం కార్యక్రమాన్ని డిప్యూటీ డీఈఓ పరిశీలించారు. అన్ని సబ్జెక్టులలో పాఠ్యాంశాల బోధన పూర్తి అయిందా అంటూ విద్యార్థులను ఆరా తీశారు. పరీక్షలు దగ్గర పడుతున్న కొద్దీ ఒత్తిడికి గురి కావద్దన్నారు. అనుమానాల నివృత్తి కోసం ఉపాధ్యాయుల సాయం తీసుకోవాలన్నారు. అనంతరం అనంత సంకల్పం కార్యక్రమం నిర్వహిస్తున్న విధానం, చర్యల గురించి ఎంఈఓ శ్రీధర్‌ను అడిగి తెలుసుకున్నారు.

అలాగే మండలంలోని కనుకూరు ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ స్థాయి ఇంగ్లిష్ ఫెస్టివల్‌ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీవైఈఓ పద్మప్రియ , ఏఎంఓ హరికృష్ణ, న్యాయనిర్ణేతగా ఉషారాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆంగ్ల భాషలో క్విజ్, ఆంగ్ల స్టోరీ టెల్లింగ్, ఆంగ్ల బోధన, టీఎల్ఎం తయారీ, ఆంగ్ల స్కిట్ కార్యక్రమాలతో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. కంబదూరు, కళ్యాణదుర్గం, బ్రహ్మసముద్రం మండలం పాలవెంటాపురం, కనుకూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు, కుందుర్పి మండల యర్రగుంట ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఫిరోజ్‌ఖాన్, ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు.

తక్షణ సాయం పంపిణీ


నగదు అందిస్తున్న సచివాలయ మండల కన్వీనర్ తిమ్మరాజు

శెట్టూరు: మండలంలోని గంటయ్యదొడ్డి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన బోయ నాగరాజు(47) కుటుంబానికి తక్షణ సాయం అందించారు. శుక్రవారం సర్పంచ్, సచివాలయ మండల కన్వీనర్ తీన్మార్ తిమ్మరాజు వైఎస్సార్ బీమా కింద రూ. 10,000 తక్షణసాయం మృతుని భార్య మారెక్కకు అందజేశారు. మిగినబీమా సొమ్ము లబ్ధిదారుల ఖాతాకు జమవుతుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు, వెల్ఫేర్ అసిస్టెంట్ హనుమంతరెడ్డి, వలంటీర్లు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నిర్మూలించాలి

ఉరవకొండ రూరల్/బొమ్మనహాళ్/కూడేరు/విడపనకల్లు: బాల్య వివాహాలు నిర్మూలించాలని వైద్యాధికారులు సూచించారు. శుక్రవారం ఉరవకొండ, బొమ్మనహాళ్, డీహీరేహాళ్, విడవనకల్లు మండలాల్లో బేటీ బచావో- బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు మగపిల్లలతో సమానంగా ఆడపిల్లలను చూసుకోవాలన్నారు. 18 ఏళ్లు నిండిన తర్వాతనే అమ్మాయిలకు పెళ్లి చేయాలని, బాల్య వివాహాలు చేస్తే చట్టపరంగా చర్యలుంటాయని హెచ్చరించారు. కార్యక్రమాల్లో రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వెంకటేష్, శ్రీధరఘట్ట వైద్యాధికారిణి గీతాభార్గవి, డి.హీరేహాళ్ వైద్యాధికారి శ్రావణ్‌కుమార్, కూడేరు సీహెచ్‌ఓ మోహన్‌బాబు, పెద్దకొట్టాలపల్లి పీహెచ్‌సీ వైద్యులు హరినాథ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్లు, సూపర్‌వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశావర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చేపల ఉత్పత్తిలో అగ్రస్థానం

గుమ్మఘట్ట: రాష్ట్రంలో చేపల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్నామని మత్స్య అభివృద్ధి అధికారి లక్ష్మీనారాయణ, వెలుగు ఏపీ గంగాధర అన్నారు. స్థానిక మండల సమాఖ్య ఫిష్ ఆంధ్ర- ఫిట్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చేపల విక్రయం, మార్కెట్ ఏర్పాటు చేయడంపై మత్స్యకారులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ మత్స్యకారులకు ప్రభుత్వం సబ్సిడీతో రుణ సదుపాయం కల్పిస్తోందన్నారు. యూనిట్ విలువ లక్ష రూపాయలు కాగా, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 60 శాతం సబ్సిడీ, బీసీ , ఇతరులకు 40 శాతం సబ్సిడీ పోగా మిగిలిన మొత్తానికి ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం కల్పిస్తుందన్నారు. ఆక్వా హబ్‌ల ద్వారా చేపల విక్రయాన్ని పెంపొందించుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో ఏపీఎం కళానాయక్, సీసీలు, మత్స్యకారులు పాల్గొన్నారు.

పాపంపల్లిలో వరుస దొంగతనాలు

కళ్యాణదుర్గం: మండలం పాపంపల్లిలో నెల రోజులుగా వరుస చోరీలు జరుగుతున్నాయి. దీంతో దొంగలు ఎప్పుడు ఏం ఎత్తుకెళ్తారో అన్న భయంతో గ్రామస్తులు బిక్కుబిక్కుమంటున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. రెండు రోజుల క్రితం గ్రామానికి చెందిన ఆర్ వెంకటరెడ్డి, పాలబండ్ల జయప్పకు చెందిన మూడు గేదెలను గుర్తు తెలియని దుండగులు అపహరించుకు వెళ్లారు. ఈ సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. వాటి విలువ సుమారు రూ.1.50 లక్షలు ఉంటుందని బాధితులు వాపోయారు. 15 రోజుల క్రితం ఇదే గ్రామంలోనే ఓ కిరాణా దుకాణంలో చోరీ జరిగింది. దీన్ని మరువకముందే గేదెలు అపహరణకు గురికావడం గ్రామస్తులను కలవరపెడుతోంది. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినా.. ఎక్కడా పనిచేయడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. పోలీసులు రాత్రి సమయంలో గస్తీ నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నాణ్యతకు మారుపేరు భారతి సిమెంట్


తాపీ మేస్త్రీలకు ప్రమాద బీమా బాండ్లను అందజేస్తున్న టెక్నికల్ ఇంజనీర్ మోతీలాల్ నాయక్

కూడేరు: అత్యుత్తమ నాణ్యత, మన్నికకు భారతి సిమెంట్ మారుపేరు అని ఆ కంపెనీ టెక్నికల్ ఇంజనీర్ వి.మోతీలాల్‌నాయక్ అన్నారు. శుక్రవారం కూడేరులో శ్రీరంగా సిమెంట్ ఏజెన్సీ ఆధ్వర్యంలో భారతి సిమెంట్ నాణ్యత, వాడకంపై తాపీ మేస్త్రీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భారతి సిమెంట్ రొబోటిక్ క్వాలిటీ కంట్రోల్‌తో తయారవుతోందన్నారు. అందుకే నిర్మాణాలకు ఎక్కువగా నాణ్యత కలిగిన భారతి సిమెంట్‌నే వాడుతున్నారన్నారు. తర్వాత తాపీ మేస్త్రీలకు రూ.లక్ష ఉచిత ప్రమాద బీమా బాండ్లను అందజేశారు. కార్యక్రమంలో డీలర్ మల్లికార్జున యాదవ్, తాపీ మేస్త్రీలు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి రథోత్సవం


వీరబ్రహ్మేంద్ర స్వామి రథోత్సవ దృశ్యం

శెట్టూరు: మండలంలోని బచ్చేహళ్లిలో వీరబ్రహ్మేంద్ర స్వామి రథోత్సవం కనుల పండువగా నిర్వహించారు. రెండు రోజుల నుంచి గ్రామంలో వీరబ్రహ్మేంద్రస్వామి బ్రహ్మోత్సవాలు చేపట్టారు. శుక్రవారం పూర్ణ కుంభంతో రథోత్సవం నిర్వహించారు. రథోత్సవాన్ని చూడటానికి పెద్ద సంఖ్యలో ప్రజలు, భక్తులు తరలివచ్చారు. స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. రాత్రికి వీరబ్రహ్మేంద్రస్వామి నాటికను ప్రదర్శించారు. శనివారం గ్రామంలో రాతి దూలం లాగుడు పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేయనున్నట్లు సర్పంచ్ ప్రకాష్, ఎంపీటీసీ నరసిహులు, గ్రామపెద్దలు తెలిపారు.

కొనసాగుతున్న నీటి సరఫరా

కూడేరు: మండలంలోని పీఏబీఆర్ డ్యాం నుంచి ధర్మవరం కుడికాలువకు నీటి సరఫరా కొనసాగుతోంది. జనవరి 5న కుడి కాలువకు ఇరిగేషన్ అధికారులు నీటిని విడుదల చేసిన సంగతి విదితమే. రోజుకు 113 క్యూసెక్కుల నీటిని కాలువకు వదులుతున్నట్లు ఇరిగేషన్ జేఈఈ లక్ష్మీదేవి శుక్రవారం తెలిపారు. గత ఏడాది ఆగస్టు నుంచి నవంబర్ వరకు కూడా నీటిని సరఫరా చేశారు. డ్యాం నుంచి ధర్మవరం వరకూ కుడికాలువ 112 కి.మీ. దూరం ఉంది. నెలల తరబడి కాలువలో నీరు ప్రవహిస్తుండడంతో పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెంపొందుతున్నాయి. నీటి సమస్య ఉండదన్న ధైర్యంతో రైతులు పంటలను సాగు చేసుకుంటున్నారు.

నివాళి

బొమ్మనహాళ్: మండలంలోని దర్గాహొన్నూరు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు ఓంకారప్ప తండ్రి బీసీ వన్నప్ప (85) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ కాపురామచంద్రారెడ్డి శుక్రవారం ఆ గ్రామానికి వెళ్లి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మృతదేహంపై పూలమాల వేసి నివాళ్పురించారు. కార్యక్రమంలో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గొని ఉపేంద్రరెడ్డి, మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, సీనియర్ నేత చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అతిగా మద్యం సేవించి వ్యక్తి మృతి

రాయదుర్గం రూరల్: మండలంలోని మల్లాపురం గ్రామానికి చెందిన గొల్ల క్రిష్ణమూర్తి (35) అతిగా మద్యం సేవించడం వల్ల స్థానిక భంభం స్వామి లేఅవుట్ ప్రాంతంలో మృతి చెందినట్లు హెడ్‌కానిస్టేబుల్ రఘునాథ్ తెలిపారు. మద్యానికి బానిసై అనారోగ్యంతో మృతి చెందినట్లు భార్య పద్మావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఓటు సద్వినియోగం చేసుకోండి


మాట్లాడుతున్న కమిషన్ దివాకర్‌రెడ్డి


మాట్లాడుతున్న ఆర్డీఓ నిశాంత్ రెడ్డి

రాయదుర్గం: అర్హులందరూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగంపై శుక్రవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. రాయదుర్గంలో మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, తహసీల్దార్ మారుతి మాట్లాడారు. సాధారణ ఎన్నికల్లో వేసే ఓటింగ్ విధానం కంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వేసే ఓటు విధానం భిన్నంగా ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థులందరికీ ప్రాధాన్యతా క్రమంలో సంఖ్యల రూపంలో ఓటు వేయాలన్నారు.

రాయదుర్గం రూరల్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటింగ్ వేసే విధానంపై అవగాహన కల్పించాలని తహసీల్దార్ మారుతి సూచించారు. మండలపరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీడీఓ కొండయ్య అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ కొండయ్య, ఈఓపీఆర్డీ రఘురామారావు, ట్రైనర్లు వెంకటరమేష్, బాబు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు, పట్టభద్రులు సచివాలయ వెల్ఫేర్ సహాయకులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంపీడీఓ షకీలాబేగం, ఎంఈఓ తిమ్మప్ప కోరారు. శుక్రవారం స్థానిక స్త్రీశక్తి భవన్‌లో సచివాలయ సిబ్బందికి, రెవెన్యూ, పంచాయతీ అధికారులకు, ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈఓపీఆర్‌డీ విజయమ్మ పాల్గొన్నారు.

కణేకల్లు: ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటింగ్ విధానంపై గ్రాడ్యుయేట్ ఓటర్లకు అవగాహన కల్పించాలని తహసీల్దార్ రజాక్‌వలీ సూచించారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ ప్రక్రియపై సచివాలయ ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్‌డీ గూడెన్న పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: పట్టభద్రులు, ఉపాధ్యాయుల నియోజకవర్గ శాసన మండలి ఓటర్లకు స్లిప్పుల పంపిణీ వేగవంతం చేయాలని ఆర్డీఓ నిశాంత్ రెడ్డి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్సీ ఓటు వినియోగంపై సిబ్బందికి, ఓటర్లకు అవగాహన కల్పించారు. ఆర్డీఓ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నియమాల మేరకు ప్రతి ఓటరుకూ స్లిప్పును అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ విజయకుమారి, ఏఎస్ఓ ఆదినారాయణరెడ్డి, డీఎల్‌డీఓ శంకర్, ఎంపీడీఓ బాలాజీ, ఇన్‌చార్జ్ తహసీల్దార్ నాగరాజు, ఎన్నికల డీటీ వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

శెట్టూరు: మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి, వీఆర్‌ఓలకు ఎన్నిల విధులు, ఓటు ఉపయోగించే విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మహేశ్వర రెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ గంగావతి, ఏంఈఓ శ్రీధర్, డీడీఓలు, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నియమావళిపై శుక్రవారం అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ బాలకిషన్, ఎంపీడీఓ వెంకటనాయుడు, ఎంఈఓ ఓబుళపతి, డీటీ పవన్ కుమార్ పాల్గొన్నారు.

కూడేరు: ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్లు ఓటు హక్కు వినియోగంపై తప్పనిసరిగా అవగాహన కల్గి ఉండాలని తహసీల్దార్ మధుసూదన్ సూచించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఓటర్లకు, సచివాలయ ఉద్యోగులకు, టీచర్లకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఈఓ చంద్రశేఖర్, ఏఎస్ఓ ఆశా, డీటీ విజయ కుమార్, సూపరింటెండెంట్ నాగభూషణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బెళుగుప్ప: స్థానిక కన్యకాపరమేశ్వరి కల్యాణ మంటపంలో శుక్రవారం ఓటుహక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఈశ్వరయ్యశెట్టి, ఎంఈఓ మల్లారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ మహబూబ్ పీరా, ఈఓఆర్‌డీ మురళీకృష్ణ, వీఆర్‌ఓలు, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: స్థానిక స్త్రీశక్తి భవనంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్‌పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు నిర్వహించారు. తహసీల్దార్ అనిల్‌కుమార్, ఎంఈఓ ఎర్రిస్వామి, డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్, ఏఎస్ఓ సిద్దప్ప, సచివాలయ ఉద్యోగులు, పట్టభద్రులు పాల్గొన్నారు.

విడపనకల్లు: ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై మండలంలోని అధికారులకు శుక్రవారం ఎంపీడీఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.



సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

రాయదుర్గం డివిజన్
9010470185, 9010006852, 9010223701